క్లుప్తంగా

వైద్య శిబిరాలతో పేదలకు మేలు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న దయానంద్‌గౌడ్

తుర్కయంజాల్: ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు నోముల దయానంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఇంజాపూర్‌లోని వార్డు కార్యాలయంలో నీలాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి ఉచిత పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నోముల కార్తీక్‌గౌడ్, జగన్‌మోహన్‌రెడ్డి, సుమన్‌గౌడ్, పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతిని జయప్రదం చేయండి

కాంగ్రెస్ సీనియర్ నేత యాదయ్య



తలకొండపల్లి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత బోల యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ అమలు చేసి వ్యవసాయరంగాన్ని గణనీయమైన అభివృద్ధి చేసి రైతు పక్షపాతిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయాడని గుర్తు చేశారు. ఆ మహనీయుడి జయంతిని మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయగలరని ఆయన కోరారు.

'విద్యారంగంపై దృష్టి పెట్టండి'



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కడ్తాల్: విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో వ్యవస్థ గాడి తప్పిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడిచినా విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని నేటికి విద్యాశాఖకు మంత్రిని నియమించలేదని విమర్శించారు. నూతనంగా నిర్మించిన కేజీబీవీ పాఠశాల భవనాన్ని ప్రారంభించకుండా ప్రభుత్వం చోద్యం చేస్తోందని ఆరోపించారు. రెండు మూడు రోజుల్లో పాఠశాల భవనాన్ని ప్రారంభించక పోతే బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, నాయకులు వీరయ్య, లాయక్‌అలీ ఉన్నారు.

చైర్మన్ ఎన్నికపై హర్షం

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్‌గా ఆర్యవైశ్య సంఘం నాయకుడు గార్లపాటి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి నూతన చైర్మన్ కృషి చేసి ప్రజల అభిమానం చూరగొనాలని ఆయన ఆకాంక్షించారు.

బాధ్యతల స్వీకరణ

ఆమనగల్లు: స్థానిక ఎస్‌ఐగా వెంకటేష్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమనగల్లు ఎస్‌ఐగా ఇంతవరకు పనిచేసిన శ్రీనివాసులు ఆర్.జి.ఐ.ఏ ఠాణాకు బదిలీ కాగా అదే స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న వెంకటేష్ ఆమనగల్లుకు బదిలీపై వచ్చారు. స్థానిక ఠాణాలో ఎస్‌ఐగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

పత్తి వైపే రైతుల మొగ్గు



పత్తి విత్తనాలు నాటుతున్న కూలీలు

తలకొండపల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో గత మూడు రోజులుగా తెలికపాటి వర్షం కురవడంతో రైతులు విత్తనాలు వేసే పన్నుల్లో నిమగ్నమయ్యారు. రైతులు వర్షదార పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. కొన్నేళ్లుగా పత్తి సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇతర పంటలతో పోల్చితే పత్తి సాగుకు పెట్టుబడి వ్యయం తక్కువ ఉండడంతో ఆసక్తి కనబర్చుతున్నారు. ఎకరాకు 7 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తోందని రైతులు అంటున్నారు.

శిఖం ఆక్రమణలపై ఫోకస్

- సర్వే కోసం ఇరిగేషన్ శాఖ సిద్ధం
- నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు
- యాచారం పరిధిలో 116 తటాకాలు



ఇటీవల లక్ష్మణ్ చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

యాచారం: చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్(ఫుల్ లేవల్ ట్యాంకు) ఆక్రమణలపై ఇరిగేషన్ శాఖ దృష్టి పెట్టింది. ఏడాది కాలంగా వర్షాలు సరిగా లేకపోవడంతో చెరువులు, కుంటలు నీళ్లు లేక వట్టిపోయాయి. దీంతో ఎఫ్‌టీఎల్ ఆక్రమణలపై ఇరిగేషన్ శాఖ సర్వేకు రెడీ అవుతుంది. యాచారం మండలంలోని 24 గ్రామాల్లో 116 చెరువులు, కుంటలు ఉన్నాయి. ప్రస్తుతం చింతపట్ల లక్ష్మణ్ చెరువులో మినహా మరే చెరువు, కుంటల్లో చుక్కా నీరు లేదు. చింతపట్ల లక్ష్మణ్ చెరువులో ప్రస్తుతం 25 శాతం వరకు నీళ్లు ఉన్నాయి. మండలంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు శిఖం భూములపై కన్నేశారు. దిద్దుబాటు చర్యలకు నీటి పారుదల శాఖ దృష్టి కేంద్రీకరించింది.

రూ.20 లక్షలకు ప్రతిపాదనలు

మండలంలో ఇరిగేషన్ శాఖ చెరువులు, కుంటలకు సర్వే చేసి హద్దురాళ్ల పాతడం కోసం కావాల్సిన నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపింది. దాదాపు రూ.20 లక్షలకు పైగానే నిధులు ఖర్చు అవుతాయని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. వర్షాలు కురిసే లోపే నిధులు మంజూరు చేస్తే సర్వేకు ఆటంకం ఉండదని భావిస్తున్నారు. ఇటీవల ఇరిగేషన్ బృందం మండంలోని ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలను పరిశీలించి తూములు, కట్టల నిర్మాణం, కాల్వల కబ్జాపై తనిఖీలు చేపట్టారు. ప్రసుత్తం చెరువులు, కుంటల్లో నీళ్లు లేకపోవడంతో కంపచెట్లు మొలిచాయి.

వంద ఎకరాల ఆయకట్టు

వంద ఎకరాల ఆయకట్టు కలిగిన చెరువుల శిఖం భూములే కబ్జాకు గురైనట్లు ఇరిగేషన్ శాఖ అనుమానిస్తోంది. మండలంలో వంద ఎకరాలకు పైగా ఆయకట్టు కలిగిన ఏడు చెరువులు ఉన్నాయి. చింతపట్లలో లక్ష్మణ్ చెరువు, నక్కర్తమేడిపల్లిలో ఊరా, ఎక్వ చెరువులు, మల్కీజ్‌గూడలోని మగ్దుంఅలీ చెరువు, తక్కళ్లపల్లిలో చెన్నరెడ్డి చెరువు, తాడిపర్తిలో బంధం చెరువు, నల్లవెల్లి చెరువులు వంద ఎకరాలకు పైగా ఆయకట్టు కలిగి ఉన్నాయి. ఆయకట్టు అధికంగా ఉన్న చెరువుల శిఖం భూములే కబ్జాకు గురైనట్లు ఇరిగేషన్ శాఖ భావిస్తోంది.

సర్వే చేయాలి



వర్షాలు కురిసినప్పుడు నక్కర్తమేడిపల్లి ఊరా చెరువు లీకేజీ ఏర్పడి నీళ్లు వృథాగా పోతున్నాయి. మరమ్మతులపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదు. నక్కర్తమేడిపల్లి, మల్కీజ్‌గూడ గ్రామాల్లో ఇరిగేషన్ శాఖ చెరువులు, కుంటలను సర్వే చేసి హద్దు రాళ్లు పాతాలి.

– నర్సింహ, రైతు, నక్కర్తమేడిపల్లి

వర్షాల వేళ ఇబ్బంది



వర్షాలు కురిసిన వెంటనే నల్లవెల్లిలోని చెరువులోకి వరద నీరు వచ్చేలా కాల్వల మరమ్మతులు చేయాలి. వరద నీరు వచ్చే మార్గంలో కంపచెట్లు అధికంగా ఉండడంతో నీళ్లు రావడం లేదు. రికార్డుల్లో చెరువు భూమి ఎంత ఉందో సర్వే చేసి ఏ రైతుకు ఇబ్బంది లేకుండా చూడాలి.

– లక్ష్మీపతిగౌడ్, మాజీ ఎంపీటీసీ, నల్లవెల్లి

సర్వేకు ప్రతిపాదనలు



మండలంలోని వంద ఎకరాల ఆయకట్టుతో పాటు పలు గ్రామాల్లో ఉన్న శిఖం భూములను సర్వే చేసి హద్దురాళ్లు పాతించడానికి అవసరమైన నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే సర్వే చేస్తాం.

– మంజుల, డీఈఈ, ఇరిగేషన్ శాఖ

కార్యకర్తలకు అండగా ఉంటాం

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి



మాజీ ఎంపీపీ బుగ్గయ్యగౌడ్ చిత్రపటం వద్ద వంశీచంద్‌రెడ్డి, నాయకులు

కడ్తాల్: ఆపదలో ఉన్న కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలో ఇటీవల గుర్లకుంటతండాకు చెందిన రాజునాయక్ ప్రమాదానికి గురై మృతి చెందారు. అలాగే కాస్గుబావితండాకు చెందిన ధర్మానాయక్, చరికొండ గ్రామానికి చెందిన పెద్ద జంగయ్య, చిందం గుండాలు అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం పార్టీ నాయకులతో కలిసి వంశీచంద్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీకి వారు అందించిన సేవలను గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఎక్వాయిపల్లిలో మాజీ ఎంపీపీ బుగ్గయ్యగౌడ్ తృతీయ వర్ధంతికి వంశీచంద్‌రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుగ్గయ్యగౌడ్ సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, ఎంపీటీసీ మాజీ సభ్యులు ఉమావతి, రాములుగౌడ్, జహంగీర్‌బాబా, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జగన్, హీరాసింగ్, అశోక్, హన్మానాయక్, రాంచందర్, లక్ష్మయ్య, విఠలయ్యగౌడ్, జనార్దన్‌గౌడ్, కరుణాకర్, అజీజ్, కృష్ణనాయక్, తదితరులు ఉన్నారు.

జ్ఞాపకాలను పదిలంగా నిలుపుకొంటూ..



సమ్మేళనంలో కొల్కులపల్లి పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఆమగనల్లు: ఇరవై ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట కలిసి సందడి చేశారు. పాఠశాలలో కలిసి చదువుకున్న జ్ఞాపకాలు, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2003–04 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు హైదరాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అప్పటి ఉపాధ్యాయులు విజయవర్ధిని, అరుణ, బాలయ్య, అనంతాచారి, సుజీవన్‌రావ్, యాదగిరి, సూర్యప్రకాశ్‌రావ్, రాజు, అఖీంలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జగదీశ్వర్, నందు, దిలీప్‌రెడ్డి, నర్సింహ, భూపతిరెడ్డి, శ్రీరాములు, శేఖర్, దీప, కళావతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997–98 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలుచోట్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాబా, సురేశ్, దశరథ్, ప్రవీన్, రమేశ్, శ్రీను, రాజు, పర్వతాలు, బాలస్వామి, శ్రీనివాస్‌గౌడ్, గణేశ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి సమస్యలపై వినతి



ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డితో కాంగ్రెస్ నేతలు

అబ్దుల్లాపూర్‌మెట్: భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీని కలిసిన వారిలో నాయకులు శివశంకర్‌గౌడ్, నసీరుద్దీన్, ఫరీద్, హాజీ, శ్రీనివాస్, ఎల్లయ్య, శ్రీకాంత్‌లు ఉన్నారు.

మట్టి కుండలతో పర్యావరణానికి మేలు

కుమ్మర సేవా సంఘం నాయకుడు శశివర్ధన్



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

తుర్కయంజాల్: మట్టి కుండలోనే అమ్మవారికి బోనాలను సమర్పించాలని తెలంగాణ కుమ్మర సేవా సంఘం నాయకుడు ఎగిశెట్టి శశివర్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి కట్టమైసమ్మ దేవాలయం వరకు బోనాలతో ర్యాలీని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను కాపాడాలని, మట్టితో చేసిన కుండలు పర్యావరణహితంగా ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ కుమార్, వెంకటేష్, అబ్బయ్య, ఆంజనేయులు, శ్రీశైలం, విజయకృష్ణ, శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరుల తొలి బోనం సమర్పణ



హైదరాబాద్‌లో బోనాలతో మహిళలు

తలకొండపల్లి: హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న కట్ట మైసమ్మ ఆలయంలో కుమ్మరులు తొలి బోనం ఆదివారం సమర్పించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాలకు కుమ్మరులు ప్రత్యేకంగా తొలి బోనం చేసి నైవేద్యంగా అమ్మవారికి సమర్పించి తమ కోర్కెలు నెరవేరాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని తలకొండపల్లి, చుక్కాపూర్, పెద్దూర్, పడకల్, తదితర గ్రామాల నుంచి కుమ్మరి మహిళలు హైదరాబాద్‌కు తరలి తొలి బోనం సమర్పించారు. కార్యక్రమంలో మంగమ్మ, యాదమ్మ, పోచమ్మ, జంగమ్మ, ఉప్పమ్మ, పుష్పమ్మ, పుల్లమ్మ, తిరుపతి, బాలకృష్ణ, నగేష్, శంకర్, మల్లేష్, శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా పరిష్కరించండి

బీఆర్‌ఎస్, ఏబీవీపీ నాయకులు



ప్రిన్స్‌పాల్‌తో మాట్లాడుతున్న నాయకులు

మంచాల: మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని బీఆర్‌ఎస్, ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయా నాయకులు ఆదర్శ పాఠశాలను సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీసం పాఠశాల నిర్వహణ కూడా సక్రమంగా లేదన్నారు. ల్యాబ్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. లైబ్రరీ నిరుపయోగంగా మారిందన్నారు. మరుగుదొడ్లు పాడైపోయి దుర్వాసన వ్యాపిస్తుందన్నారు. విద్యార్థుల తాగునీటి కోసం ప్రభుత్వం ఇచ్చిన ఆర్వో వాటర్ ప్లాంట్ గత ఆరేళ్లుగా పని చేయడం లేదన్నారు. విద్యుత్ సమస్యల కారణంగా ట్యూబ్‌లైట్లు దిష్టిబొమ్మల్లా వేలాడుతున్నాయన్నారు. సీసీ కెమెరాలు కూడా పని చేయడం లేదన్నారు. తక్షణమే స్థానిక ప్రిన్స్‌పాల్‌ని తొలగించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాము, జంగయ్య, రఫీఫ్, శ్రీకాంత్, కృష్ణ, భూపాల్, రాజు, ఏబీవీపీ నాయకులు హరీశ్, అజయ్‌చారి, వంశీ, దత్తు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణనాయక్ సేవలు చిరస్మరణీయం

నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి



కృష్ణనాయక్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ డాక్టర్ మల్లురవి

కడ్తాల్: గిరిజన నాయకుడు సభవట్ కృష్ణనాయక్ ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి అన్నారు. మండలంలోని రేఖ్యాతండా గ్రామ పంచాయతీలో దివంగత కృష్ణనాయక్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఆయన విగ్రహావిష్కరణ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంపీ మల్లురవి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికి గుర్తుండిపోతాయని అన్నారు. కార్యక్రమంలో కృష్ణనాయక్ కుటుంబ సభ్యులు విజయ, పవన్, సాయి, ఉదయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించి తీరుతాం

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో నాయకుల స్పష్టీకరణ



ఇబ్రహీంపట్నం రూరల్: జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు



కడ్తాల్: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో స్థానిక నాయకులు



యాచారంలో జెండావిష్కరణ చేస్తున్న రావుగల్ల బాబు తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఏబీసీడీ వర్గీకరణ చేసే వరకు పోరాటం ఆపేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొండ్రు ప్రభాకర్ పేర్కొన్నారు. మందకృష్ణమాదిగ నేతృత్వంలో వర్గీకరణ సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ప్రభాకర్, మండల అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ.. దేశంలో మాదిగలకు జరుగుతున్న అన్యాయం, అక్రమాలపై మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నరన్నారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ చేసే పోరాటంలో న్యాయం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

ఆమనగల్లు: పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ జెండాను జిల్లా నాయకుడు మల్లేశ్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాపిశెట్టిరాము, కిరణ్, మైసయ్య పాల్గొన్నారు.

రాజీలేని పోరాటం

కడ్తాల్: ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి ఎమ్మార్పీఎస్ నిదర్శనమని ఈ సంఘం జిల్లా అధికారి ప్రతినిధి పాతుగంటి కృష్ణమాదిగ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలతో పాటు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

మూడు దశాబ్దాలుగా పోరు

తలకొండపల్లి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఆ సంఘం నాయకులు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్ పూలే మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు.

గ్రామాల్లో జెండావిష్కరణలు

యాచారం: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఆ సంఘం శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మాల్, యాచారం మండల కేంద్రాల్లో జెండావిష్కరణలు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని పేర్కొన్నారు.

వసతుల కల్పనకు పెద్దపీట

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

తుర్కయంజాల్: కాలనీల అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని ఈస్ట్ సూరజ్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో నివసించే వారు కలిసిమెలిసి సోదరభావంతో ఉండాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.70 కోట్ల నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయానన్నారు. గతంలో రూ.480 కోట్ల డీపీఆర్ సైతం రూపొందించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కౌన్సిలర్లు నారని కవిత, కోశిక ఐలయ్య, మంగమ్మ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కాపాడండి



అబ్దుల్లాపూర్‌మెట్: ఎమ్మెల్యే రంగారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మజీద్‌పూర్‌వాసులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలోని మజీద్‌పూర్ ఇందిరమ్మకాలనీలో ప్రజావసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రాజారాంచారి, యాదయ్యయాదవ్, వెంకటేష్‌యాదవ్, రాజు, రఘు, కృష్ణ మాట్లాడుతూ.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇళ్లు లేని నిరుపేదలకు మజీద్‌పూర్ సర్వేనంబర్ 24, 26లలోని ప్రభుత్వ భూమిలో స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించిందన్నారు. ఆ సమయంలో ఇందిరమ్మ కాలనీ కమ్యూనిటీ భవనం కోసం 1200 గజాల స్థలాన్ని కేటాయించారన్నారు. దాన్ని కొన్ని రోజులుగా గ్రామానికి చెందిన కొంతమంది ఓ మాజీ ప్రజాప్రతినిధి అండతో కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారు. విలువైన భూమిని రక్షించి, కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరగా అందుకు ఆయన స్పందిస్తూ.. ఎంపీడీఓకు ఫోన్‌లో సదరు భూమికి కంచె వేయించి ఆక్రమణదారులపై కేసులు పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ వెనుక ఎవరున్నా ఉపేక్షించకూడదని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.